మేలు కోరేవాడు
నిన్ను ప్రశ్నిస్తాడు
కీడు చేసేవాడు
నిన్ను ప్రశంసిస్తాడు
నిజాయితీపరుడిని
నమ్మితే ప్రగతి
భజన సంఘాన్ని
నమ్మితే అధోగతి

RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

ఆదివారం, జూన్ 29 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 258

## మోదీకి ధర్మ చక్రవర్తి బిరుదు ప్రదానం



**న్యూఢిల్లీ:** జైన సన్యాసి ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహరాజ్ శతాబ్ది ఉత్సవాలు సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి 'ధర్మ చక్రవర్తి' బిరుదును శనివారంనాడు ప్రదానం చేశారు. ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహరాజ్‌కు ఏడాది పొడవునా నిర్వహించే జాతీయ నివాళికి నాంది పలుకుతూ ఈ శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. జైన నేత ఆధ్యాత్మిక, పండిత వారసత్వాన్ని స్మరించుకునేందుకు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, ఢిల్లీలోని భగవాన్ మహావీర్ అహింసా భారత్ ట్రస్టు సహకారంతో ఈ శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.ధర్మ చక్రవరి బిరుదును ప్రధాని స్వీకరిస్తూ, తనను తాను ఈ బిరుదుకు అర్హుడనని భావించడం లేదని, అయితే సాధువుల నుంచి ఏది స్వీకరించినా దానిని ప్రసాదంగా స్వీకరించాలనేది మన సంస్కృతి అని చెప్పారు. ఈ ప్రసాదాన్ని తాను వినయంగా స్వీకరిస్తూ తల్లి భారతికి అంకితమిస్తున్నానని అన్నారు.ఆచార్య విద్యానంద్ జీ 1987 జూన్ 28న 'ఆచార్య' బిరుదును అందుకున్నారని ప్రధాని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఇది కేవలం గౌరవం కాదని, జైన సంస్కృతిని సంయమనం, కరుణతో అనుసంధానించే పవిత్ర ధార అని అన్నారు. క్రమశిక్షణ, సన్యాసి జీవితాన్ని గుర్తుచేసే వేడుకలు ఇవని పేర్కొంటూ ఆచార్యకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహరాజ్ స్మారక పోస్టల్ స్టాంపును ప్రధానమంత్రి మోదీ, కేంద్ర సంస్కృతి, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ విడుదల చేశారు. దీనికి ముందు 'లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహరాజ్' పేరుతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను మోదీ, షెకావత్ సందర్శించారు. ఆచార్య ఆధ్యాత్మిక ప్రయాణంలోని కీలక ఘట్టాలను గుర్తు చేసే కుడ్యచిత్రాలను ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు.

## భాగ్యనగర అభివృద్ధికి

### ఎవరూ అడ్డుపడినా ఊరుకునేదిలేదు: సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్:** హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చడంలో పీజేఆర్‌ది కీలకపాత్ర అని తెలం గాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. పీజేఆర్ కృషి వల్లే హైదరాబాద్‌కు గోదావరి, కృష్ణా జలాలు వచ్చాయని ఉద్ఘాటించారు. ఇవాళ(శనివారం) పీజేఆర్ ఫ్లైఓవర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. కొండాపూర్-గచ్చిబౌలి మార్గంలో 6 లైన్లతో 1.2 కిలోమీటర్ల ఫ్లైఓవర్‌ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించింది. రూ. 182.72 కోట్ల వ్యయంతో నుంచి కొండాపూర్ వరకు ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టింది. పీజేఆర్ ఫ్లైఓవర్‌తో గచ్చిబౌలి చౌరస్తా దగ్గర ట్రాఫిక్ సమస్య తగ్గనుంది. పీజేఆర్ ఫ్లైఓవర్‌ని ప్రారంభించిన అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉపాధి కోసం చాలామంది హైదరాబాద్ వస్తుంటారని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. పేదల నాయకుడిగా పీజేఆర్ గొప్పపేరు సంపాదించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ప్రజలు ఎప్పుడు పిలిచినా పలికే నాయకుడు పీజేఆర్ అని అభివర్ణించారు. గతంలో పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజ్‌లా కనిపించేదని గుర్తుచేసుకున్నారు. జంటనగరాల్లో 25 ఏళ్లపాటు పీజేఆర్ శకం నడిచిందని గుర్తుచేసుకున్నారు. పీజేఆర్ మంత్రిగా ఉన్నప్పుడే హైటెక్ సిటీకి పునాది పడిందని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.గతంలో హైటెక్ సిటీని ముందుకు తీసుకెళ్లింది చంద్రబాబే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. భాగ్యనగర అభివృద్ధికి ఎవరూ అడ్డుపడినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎన్నికల వరకే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధిపైనే తమ దృష్టి అని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలని కోరారు. అభివృద్ధిలో స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళున్నామని అన్నారు. రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను కొందరూ అడ్డుకునే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయం ముసుగులో అవాంతరాలు కల్పిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

### తెలంగాణలో అమిత్ షా


## పర్యటన షెడ్యూల్



**నిజామాబాద్:** కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ( తెలంగాణలో పర్యటించనున్నారు. రేపు(ఆదివారం) నిజామాబాద్‌లో పలు కార్యక్రమాల్లో అమిత్ షా పాల్గొననున్నారు. ఈ మేరకు ఆయన పర్యటన షెడ్యూల్ ఖరారైంది. అమిత్ షా పర్యటన సందర్భంగా పోలీసులు పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు. పలు ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.రేపు(ఆదివారం) ఉదయం 11:25లకు గుజరాత్‌లోని అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట ఎయిర్‌పోర్టుకు అమిత్ షా చేరుకుంటారు. మధ్యాహ్నం 1:45కు బేగంపేట్ ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లనున్నారు. అక్కడి నుంచి వినాయక్‌నగర్‌లోని జాతీయ పసుపు బోర్డు కార్యాలయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 2 గంటలకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని అమిత్ షా ప్రారంభించనున్నారు.మధ్యాహ్నం 2 గంటల నుంచి 2:30 వరకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలోనే ఆయన ఉండనున్నారు. 2:35కు నిజామాబాద్ కంఠేశ్వర్ క్రాస్ రోడ్‌లో ఏర్పాటు చేసిన దివంగత మాజీ మంత్రి ధర్మపూరి శ్రీనివాస్ విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరించనున్నారు. 2: 45 నిమిషాల నుంచి 4గంటల వరకు పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో జరిగే కిసాన్ మహాసభలో అమిత్ షా పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు అమిత్ షా చేరుకుంటారు.

### బీసీఏ పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు

## దరఖాస్తుల ఆహ్వానం



**ఉస్మానియా యూనివర్సిటీ:** ఉస్మానియా యూనివర్సిటీపరిధిలోని బీసీఏ పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీఏ మెయిన్, బ్యాక్ లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని, ఫలితాలను తమ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.

### తెలంగాణలో నాలుగు రోజులు వానలు

## హెచ్చరించిన ఐఎండీ



**హైదరాబాద్** తెలంగాణలో రాగల నాలుగు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. ఆదివారం రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు పడుతాయని పేర్కొంది. సోమవారం రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిదిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే అవకాశం ఉందని వివరించింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్టును జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడి చిన 24గంటల్లో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, పెద్దపల్లితో పాటు పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిశాయి.

## రూ.ఐదువేలు ఇచ్చుకో

## కార్డు పుచ్చుకో.

**- కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తుదారుల నుంచి కాంట్రాక్టు ఉద్యోగుల వసూళ్లు**



**హైదరాబాద్ సిటీ:** 'మీకు కొత్త రేషన్ కార్డు కావాలా.. అయితే రూ.5వేలు సమర్పించుకోండి' అంటూ కాంట్రాక్ట్ ఉద్యోగులు వసూళ్లకు తెరతీశారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుని ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న వారు చివరకు డబ్బు వెచ్చించి కార్డును తీసుకుంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొత్త రేషన్‌కార్డుల జారీకి గ్రేటర్ పరిధిలో క్షేత్రస్థాయి లో సర్వేలు పూర్తిస్థాయిలో జరగకపోవడంతో దరఖాస్తులు చాలా వరకు పెండింగ్‌లో ఉంటున్నాయి .పౌరసరఫరాల శాఖ అధికారులు మాత్రం సిబ్బంది తక్కువగా ఉన్నారని, ఎక్కువ సంఖ్యలో ఉన్న దరఖా స్తులను పరిశీలించాలంటే సమయం పడుతు ందని చెబుతున్నారు. వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు 50శాతం కూడా పరిశీలిం చలేదని సమాచారం. ప్రస్తుతం రేషన్ షాపుల్లో సన్నబియ్యం ఇస్తుండడంతో చాలామంది కొత్త రేషన్‌కార్డును ఎలాగైనా పొందాలనే పట్టుదలతో సివిల్ సప్లయ్ అధికారులను ఆశ్రయిస్తున్నారు. ఈ పరిస్థితిని తమకు అనుకూలంగా మార్చుకున్న పౌరసరఫరాల శాఖలోని కొందరు కాంట్రాక్టు ఉద్యోగులు రేషన్‌కార్డు జారీ కోసం అక్రమ వసూళ్లకు తెరలేపినట్లు ఫిర్యాదులు వచ్చాయి. ఈ క్రమంలోనే బాలానగర్ ప్రాంతంలో కొత్త రేషన్‌కార్డు దరఖాస్తులను పరిశీలించి ఇవ్వడానికి ఏఎస్ఓ కార్యాలయంలో పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగులతో అధికారులు వసూళ్లకు పాల్పడుతున్నట్లు పలువురు వాపోయారు. దరఖాస్తు దారుల నుంచి రూ.3వేల నుంచి రూ.5వేల వరకు డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. విధిలేక కొందరు డబ్బులు ముట్టజెప్తున్నారని, ఈ అక్రమ వసూళ్లలో కొంతమంది అధికారులకు కూడా వాటా వెలుతున్నట్లు సమాచారం. డబ్బులిచ్చిన వారి దరఖాస్తులకు ప్రాధాన్యం ఇస్తూ, ఇతర దరఖాస్తులు పెండింగ్‌లోనే పెడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కొనసాగుతున్న దరఖాస్తుల పరిశీలన..కొత్త రేషన్‌కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ కొనసాగుతోందని, అర్హులకు రేషన్ కార్డులు ఇచ్చేందుకు పౌరసరఫరాల శాఖ అధికారులు, ఉద్యోగులు క్షేత్రస్థాయిలో తిరుగుతున్నారని జిల్లా అధికారులు పేర్కొంటున్నారు. చాలా మంది అర్హత లేకపోయినా రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారని, వాటన్నింటినీ సమగ్రంగా పరిశీలించి ఇచ్చేందుకు కొంత సమయం పడుతుందని అధికారులు వివరిస్తున్నారు.

### కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారు

## మంత్రి ఉత్తమ్ ఫైర్




**హైదరాబాద్:** పదేళ్ల కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్టులకు మాజీ సీఎం కేసీఆర్ మెయింటనెన్స్ చేయలేదని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమీషన్లకు కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. భారీ వాహనాలను జూరాలపై నడపటం సేఫ్టీ కాదని ఆనాడే అధికారులు నిర్ధారించారని... కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జూరాల డ్యామ్‌కు అనుసంధానంగా మరో బ్రిడ్జికి రూ. 100 కోట్లు ఇప్పుడే మంజూరు చేస్తున్నామని ప్రకటించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.భారీ వాహనాల వల్ల జూరాల ప్రాజెక్ట్‌కు ప్రమాదం ఉందని తెలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరపున రూ. 100 కోట్లు మరో బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. పదేళ్ల పాటు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రాజెక్ట్‌లను పట్టించుకోకపోవడంతోనే దెబ్బతింటున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో పూడికతీత పనులు కూడా చేపట్టలేదని ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్ట్ పూడికతీత పనులు వెంటనే చేపడతామని స్పష్టం చేశారు. రూ.300 కోట్లతో రెండవ గ్యాంటి క్రెన్ మంజూరు చేస్తున్నామని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.4 టీఎంసీల నీటిని ర్యాలంపాడు రిజర్వాయర్‌లో నింపేలా పనులు చేపడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 90శాతం పూర్తయినా నెట్టెంపాడు పనులను కూడా కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వంలో నెట్టెంపాడుకి రూ.2,753 కోట్లు మంజూరు చేశామని గుర్తుచేశారు. డిసెంబర్ నాటికి వందశాతం పనులు చేసి నెట్టెంపాడు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మక్తల్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. ఇరిగేషన్ శాఖలో 1100 మంది ఇంజనీర్లను నియమించామని ప్రకటించారు. ప్రతిపక్షాలు సాగు, నీటి ప్రాజెక్ట్‌లపై తప్పుడు ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. ఇరిగేషన్ శాఖ అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రజాస్వామ్యంలో

### భౌతిక దాడులకు ఎన్నటికీ ఆస్కారం ఉండకూడదు: కేటీఆర్



**హైదరాబాద్:** తెలంగాణలో అరాచకత్వం పెట్రేగిపోతు ఓందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామా రావు ఆరోపించారు. రేవంత్‌రెడ్డి లాంటి నేతలు ఈ రాష్ట్రాన్ని నడిపిస్తుంటే, అబద్ధాలు, దుష్ప్ర చారం అంశాలుగా సమాజంలో రోజువారి సాధారణ అంశాలుగా మారిపోతాయని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు ఎన్నటికీ ఆస్కారం ఉండకూడదని సూచించారు. శాంతియుతంగా ఉండాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఇవాళ(శనివారం) తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. అబద్ధాలకు, అసందర్భ ప్రేలాపనలకు, మీడియా ముసుగులో చేసే నీచపు రాజకీయాలకు కూడా అస్సలు తావుండకూడదని సూచించారు. ఈనాటి దిగజారుడు రాజకీయాల్లో అన్ని మెయిన్ స్ట్రీమ్‌కి తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన మిత్రులకే ఈ పాపమని విమర్శించారు. బీఆర్ఎస్ సోదర, సోదరీమణులందరూ ప్రశాంతంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్‌పై ముఖ్యమంత్రి, ఆయన అనుచరగణం చేస్తున్న బురదల్లే కుట్రపూరిత కార్యక్రమంపై చట్టబద్ధమైన ప్రక్రియను నమ్మి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు మాజీ మంత్రి కేటీఆర్.పార్టీపైన శ్రేణులకు ఉన్న ప్రేమను, నిబద్ధతను తాను పూర్తిగా అర్థం చేసుకోగలనని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. అదే విధంగా పార్టీపై, నాయకులపై జరుగుతున్న దుష్ప్రచారంపై మీలో ఉన్న ఆవేదనను కూడా తాను అర్థం చేసుకోగలనని అన్నారు. ఈ విషయాల్లో న్యాయస్థానాలను ఆశ్రయిద్దామని సూచించారు. ఈ సిగ్గుమాలిన బురదజల్లే రాజకీయాలకు మనం చట్టబద్ధంగా సమాధానం ఇవ్వాలని చెప్పారు. మనం అందరం ఇప్పుడు కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలపై, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు, మోసాలపై ప్రశ్నించడం పైనే దృష్టి సారించాలని మాజీమంత్రి కేటీఆర్ కోరారు.

### 13మంది మావోయిస్టుల


## లొంగుబాటు



**రాయ్‌పూర్,** : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో బీజాపూర్ జిల్లాలో 13 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఎనిమిది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిపై రూ.23 లక్షల రివార్డు ఉందని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి పునరావాసం కల్పిస్తామని ప్రకటిం చారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ తో మావో యిస్టుల వైపుభారీగానష్టంవాటిల్లుతోంది. ఈ నేపథ్యంలో పలువురు మావోయిస్టులు లొంగిపోతున్నారు.

### మరో పథకానికి డేట్ ఫిక్స్

## ఏపీ ప్రభుత్వం కీలక ప్రకటన




**అమరావతి:** సూపర్ సిక్స్ పథకాలో భాగంగా మహిళా శక్తి పేరిట ప్రకటించిన ఉచిత బస్సు ప్రయాణం హామీపై కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇవాళ (శనివారం) ఉండవల్లిలోని తన నివాసంలో మహిళలకు ఉచిత బస్సు పథకంపై సంబంధిత అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్ర బాబు పలు కీలక సూచనలు చేశారు. ఈ పథకం అమలు చేయడంలో ఇబ్బందులు తలెత్తకుండా ఆక్యుపెన్సీకి తగ్గట్లుగా బస్సులు నడిపించాలని సూచించారు. తమ ప్రభుత్వానికి ఆర్థికంగా భారమైనా ఆగస్ట్ 15వ తేదీ నుంచే ఈ పథకం అమలు చేయాలని తెలిపారు. ఇకపై ఆర్టీసీలో ప్రవేశపెట్టేవన్నీ ఈవీ, ఏసీ బస్సులే ఉండాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.పురపాలక శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం అలాగే.. మున్సిపల్, పురపాలక శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉండవల్లి నివాసంలో సమీక్షకు మంత్రి నారాయణ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. అమృత్ స్కీమ్ కింద తాగునీరు పైప్‌లైన్ పనులకు టెండర్లు పిలిచామని సీఎం చంద్రబాబు తెలిపారు. వారంలో రూ.5,350 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలుస్తామని సీఎం చంద్రబాబు అన్నా రు. గుంటూరు, విశాఖపట్నంలో చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నెల్లూరు, రాజమండ్రి ప్లాంట్లకు టెం డర్లు పూర్తి అయ్యాయని చెప్పారు. కడప, కర్నూలు, విజయవాడ, తిరుపతి ప్లాంట్లకు త్వరలో టెండర్లు పిలుస్తామని అన్నారు. మున్సి పాలిటీల్లో ఆధునిక యంత్రాల కొనుగోలుకు రూ.225 కోట్లు కేటాయించామని తెలిపారు. వీలైనంత త్వరగా లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

# మాదక ద్రవ్యాలు, స్మార్ట్ ఫోన్ ల పట్ల పిల్లలు అప్రమతంగా ఉండాలి

**- చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్**

**కరీంనగర్ జూన్ 28**

శనివారం విద్యానగర్ లో గల గ్లోబల్ రత్నం ప్రైవేట్ పాఠశాలలో, మహిళా శిశు సంక్షేమ శాఖ చైల్డ్ హెల్ప్ లైన్, పోలీస్ శాఖ షీ టీం మరియు ఎక్సైజ్ శాఖ వారు సంయుక్తంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్ పాల్గొని, స్మార్ట్ ఫోన్ ద్వారా సోషల్ మీడియా లో ప్లే స్టోర్ ద్వారా వివిధ అప్ లు ఇన్స్టాల్ చేసుకునేటప్పుడు అన్నింటికీ ఆలో ఇవ్వవద్దు అని అన్నారు, వివిధ వీడియోలు చూసి, వారి లాగా స్మోకింగ్, ఆల్కహాల్ అలవాటు పడటం, పుట్టినరోజు వేడుకలు రోడ్ల పై చేసుకోవాలని అనుకోవడం మంచిది కాదు వాటి ద్వారా చాలా ఇబ్బందులు వస్తాయి, అది నిజమైన జీవితం కాదు అని అన్నారు, మత్తు పదార్థాలు వివిధ రూపాలలో ఉన్నాయి,



ముఖ్యంగా చాక్లేట్స్ కూడా ఉన్నాయి కావున ఏదైనా తినేటప్పుడు పిల్లలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అర్బన్ ఎస్ ఐ పాషా, షీ టీం కానిస్టేబుల్ స్వప్న, నషా ముక్తు భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్స్ మాలతీ, తిరుపతి, సి ఎచ్



ఎల్ కేసు వర్కర్ మహేష్, ప్రిన్సిపాల్ కె ప్రవీణ్, పాఠశాల సిబ్బంది పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# సామాజిక పేదరిక నిర్మూలనకు ప్రభుత్వాలు కృషి చేయాలి

**రామకృష్ణాపూర్ :**



సామాజిక పేదరిక నిర్మూలనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు అడ్వకేట్ రాజలింగు మోతే అన్నారు. శనివారం అంతర్జాతీయ పేదల దినోత్సవం సందర్భంగా పట్టణంలో ఆయన మాట్లాడారు. తరాలు మారినా.. ప్రభుత్వాలు మారినా విద్యా, ఆరోగ్యం, సామాజిక బంధాలు, రాజకీయ శక్తి వంటి సామాజిక అంశాలలో పేదలు వెనుకబడి ఉన్నారని ఆయన అన్నారు. ప్రాథమిక అవసరాలైన ఆహారం, వైద్యం,పరిశుభ్రమైన నీరు పేదలకు అందడం లేదన్నారు. ఈ పేదరికం వల్ల వ్యక్తులు సామాజిక రాజకీయ ప్రక్రియలలో పాల్గొనకుండా నిరోధిస్తుందన్నారు. ఇది వారి స్వంత జీవితాలపై నియంత్రణ కోల్పోయేలా చేస్తుందన్నారు. విద్య, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా పేదరికాన్ని నిర్మూలించేలా ప్రభుత్వాలు తగు సత్వర చర్యలు తీసుకోవాలన్నారు.విడుదల చేశామని, ఫలితాలను తమ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. మార్కుల మెమోలను సంబంధిత కళాశాల నుంచి మూడు వారాల తర్వాత పొందవచ్చని పేర్కొన్నారు.

# శభాష్ నవాబు పేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల

**- ప్రయివేటు స్కూల్ కి ధీటుగా పనిచేస్తుంది**
**- ఏటేటా పెరుగుతున్న ప్రజాఆదరణ మండలం లోనే ఆదర్శంగా నిలుస్తున్న వైనం**
**- తల్లిదండ్రుల చూపు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వైపు**

**చిగురు మామిడి (హుస్నాబాద్ ప్రతినిధి)**

చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఏటేటా ప్రజాదరణ పొందుతూ తల్లిదండ్రుల మనసు చూర గొంటుంది అందుకు ప్రతిఫలంగా అడ్మిషన్ లు ఈ యేడాది గత ఏడాదితో పోలిస్తే మిన్నగా వున్నాయి . ప్రయివేట్ బదులలో అధిక ఫీజులు చెల్లించలేక కొట్టుమిట్టాడుతున్న మధ్యతరగతి తల్లిదండ్రులకి నవాబుపేట ప్రభుత్వ పాఠశాల ఒక వరప్రదయినిగా కనబడుతుంది అందుకే తల్లిదండ్రులు వారి పిల్లల్ని ఇదే స్కులో లో చేరిపించేందుకు శ్రద్ధ చూపిస్తున్నారు . ఆంగ్ల మాధ్యమ లో భోధన తొ పాటు ఆడుతూ పాడుతూ మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఈ స్కూల్ సొంతం చిన్నపిల్లల తొ చిన్నపిల్లల లా స్నేహితులుగా తల్లిదండ్రుల లాగా మారిపోయి శ్రద్ధగా పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు ఉపాధ్యాయిని మణులు ఉండ టం చేత పిల్లలు బడి తప్పించకుండ రోజు స్కూల్ రావడం . దాని వలన హాజరు శాతం పెరగటం ఇలా అనేక కారణాలు ఉన్నాయి మంచి ఆటమైందనం ఆటలతో పాటలతో కూడిన చదువు . ఇంటిని మరిపించే పోషకాలున్న మధ్యాహ్న భోజనం . రోజు శుభ్రంగా ఉంచే మరుగుదొడ్లు త్రాగు నీరు. వాడుక నీరు.శుభ్రంగా ఉండే తరగతి గదులు . ఇంతమంచి వాతావరణం ఉంది కాబట్టి తల్లిదండ్రులు ఈ స్కూల్ లో తమ పిల్లలని చేర్పించడానికి ఎక్కువ ఇష్టం చూపిస్తున్నారు.మండలం లో ఎన్ని ప్రయివేట్



స్కూల్ లు ఉన్న తమ పిల్లల్ని ఇన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ స్కూల్ లో కి మాత్రమే పంపిస్తాం అని ప్రభుత్వ ఇచ్చే పథకాలను సద్వినియోగ పరుచుకుంటామని . పిల్లలకి యూనిఫాం లు .పుస్తకాలు . ఇలా ఎన్నో సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తున్నపుడు అంతేకాకుండా ఆంగ్ల మాధ్యమం లో విద్యను అందిస్తున్నప్పుడు తప్పకుండా మా గ్రామం లో ఉన్న ఐదేండ్లు నిండిన ప్రతి పిల్లవాణ్ణి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కే పంపిస్తాం అని .




ఉపాధ్యాయ బృందం మరియు ప్రధాన ఉపాధ్యాయులు మా పిల్లల పైన ఎంతో శ్రద్ధ తొ మంచి విద్యాబుద్దులు నేర్పించడమే కాదు మంచి క్రమశిక్షణ కూడా నేర్పిస్తున్నారని విలువలతో కూడిన విద్యను కూడా అందిస్తున్నారని ప్రతి విద్యార్థి పైన ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ఇలా అమ్మల ఆడిస్తూ నాన్నల లాలిస్తూ స్నేహితునిల సరదాగా గడుతున్నందున మా పిల్లలు ప్రభుత్వ స్కూల్ కి వెళ్ళడానికి ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నారని తల్లిదండ్రులు త హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందులో ఆంగ్ల మాధ్యమం లో భోధన ఆహ్లాదకరమైన వాతావరణం విశాల మయిన తరగతి గదులు ఉన్నాయి కాబట్టి మన పిల్లల్ని ప్రభుత్వ పాఠశాల లకి పంపడం మన బాధ్యత అని వారు గుర్తు చేశారు ఏదేమైనా నవాబు పేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఏటేటా అడ్మిషన్ లు పెరగడం విద్యార్థులలో మంచి మార్పు, క్రమశిక్షణ, ప్రవర్తనా , కనబడటం చూస్తూంటే దాని వెనకాల ఆ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు మరియు అధ్యాపక బృందం యొక్క అకుంఠిత శ్రమ అందరికీ కనబడుతుంది.

# జర్నలిస్టు శివప్రసాద్ కు సన్మాన అభినందనల వెల్లువ



**(కాల్వ శ్రీరాంపూర్ ప్రతినిధి,) జూన్ 28.** జర్నలిస్టు శివప్రసాద్ కు కాల్వ శ్రీరాంపూర్ మండలం తో పాటు స్వగ్రామం గంగారంలో అభినందనల వెల్లువ కొనసా గుతోంది. శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండ ˊలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని శివప్రసాద్ స్వగ్రామం ఊషన్నపల్లిలోని యాదవ కాలనీలో శాలువాలతో సన్మానించి సీటు తినిపించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు యూనియన్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా మా గ్రామ ముద్దుబిడ్డ బాలే శివప్రసాద్ ఎన్నిక కావడం ఎంతో అభినందనీయమన్నారు. జర్నలిస్టు వృత్తి సమాజంలో నిరంతరం కత్తి మీద సాము లాంటిదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సామాన్యులకు అందేందుకు కృషి చేసే వృత్తి జర్నలిస్టు వృత్తి అన్నారు జర్నలిస్టు శివప్రసాద్ సూర్య దినపత్రికలో పనిచేస్తూ మండలంలోని సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులకు, ప్రభుత్వానికి తెలియజేస్తూ వార్త కథనాలు రాయడం సంతోషిదాయకమన్నారు. శివప్రసాద్ మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్, యాదవ సంక్షేమ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు ముష్కే రవి, మాజీ వార్డు సభ్యులు చీర ఓదెలు, జంగిటి రాజయ్య, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ రానవేన రామస్వామి, నాయకులు చీర్లంచ రవి, జునుమాల రాజ కొముర‌య్య, జాల్ల రాజకుమార్, జునుమాల అశోక్, ముష్కే రాజయ్య, జునుమాల కుమార్, ఉమ్మల్ల లింగయ్య, గొడుగు శ్రీను, గొడుగు రాజు, గొడుగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ పమేల సత్పతి**

**కరీంనగర్,జూన్ 28, మెదక్ టుడే న్యూస్:**



బంధువుల పిల్లల ను వారి నుండి చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి తెలిపారు.మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ కు చెందిన రెండు కుటుంబాల్లోని పిల్లలు లేని వారు వారి బంధువులు, రక్తసంబంధీకుల నుండి చట్టబద్ధమైన దత్తత తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దత్తత ఉత్తర్వులను దత్తత తల్లిదండ్రులకు అందజేశారు. కలెక్టర్ కార్యాలయంలో శనివారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. బంధువులు రక్తసంబంధీకుల నుండి దత్తత తీసుకోదలిస్తే జిల్లా పరిషత్ కార్యాలయం లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం కరీంనగర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిసిపిఓ పర్వీన్, ఎల్.సి.పి.ఓ రాజు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ లో నలుగురు మంత్రుల పర్యటన నవ్వుల పాలు

**- అవాకులు చెవాకులు, ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఒరగబెట్టింది ఏమీ లేదు**
**- కొత్త సీసాలో పాత సారాయి పోసినట్లు మసి పూసి మారేడు కాయ చేశారు**
**- బిఆర్ఎస్ హయాంలో తాము ప్రతిపాదనలు చేసి, మంజూరూ చేసిన పనులకు శంకుస్థాపనలు చేయడం గొప్పనా..?**
**- గౌరవెల్లి ప్రాజెక్టు నిర్వాసితులకు 30 లక్షలు ఇప్పిస్తానని 19 లక్షలకు పరిమితం చేసింది ఎవరు..?**
**- గౌరవెల్లి ప్రాజెక్టుపై గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేయించింది ఎవరు.. కేసు వేసిన వ్యక్తి నేటి వరకు మంత్రికి ఎందుకు చిక్కడం లేదు**
**- కొత్తపల్లి, హుస్నాబాద్ నాలుగు లైన్ల రహదారికి మంజూరే రాలేదు..**
**- ప్రస్తుతం ఉన్న రహదారి బిఆర్ఎస్ హయాంలోనే పూర్తి చేసాం**
**- మెడికల్ కళాశాలే రాలేదు పి.జి కాలేజి పెట్టడం ఎలా సాధ్యం**
**- ఎమ్మెల్యే గెస్ట్ హౌజ్, గర్ల్స్ జూనియర్ కాలేజి, మాతా శిశు వంద పడకల ఆసుపత్రి, గౌరవెళ్లి ప్రాజెక్టు, పాలి టెక్నిక్ కళాశాల నిర్మాణం పూర్తిచేశా**
**- ఎస్సీ, ఎస్టీ, గురుకులాల పక్కా భవనాలు నిర్మించాం, బీసీ మైనారిటీ గురుకులాలను తీసుకొచ్చా**
**- కొత్తగా మాతా శిశు ఆసుపత్రిలో కేవలం అదనంగా 100 బెడ్ల మంజూరు మాత్రమే వచ్చింది**
**- ఇంజనీరింగ్ తరగతుల నిర్వహణకు మేము కట్టించిన పాలిటెక్నిక్ కళాశాలనే గతయింది**
**- గడచిన పది సంవత్సరాలలో హుస్నాబాద్ రూపు రేఖలను మార్చిన ఘనత కేసీఆర్ కు, బిఆర్ఎస్ పార్టీకి మాత్రమే దక్కుతుంది**
**- నేడు కాంగ్రెస్ హయాంలో హుస్నాబాద్ ప్రాంతం కబ్జాలకు, దోపిడీకి కేరాఫ్ అడ్రస్ గా మార్చారు**
**-హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులువొడితల సతీష్ కుమార్ ధ్వజం**




**హుస్నాబాద్ (హుస్నాబాద్ ప్రతినిధి)**

గడచిన 10సంవత్సరాలలో హుస్నాబాద్ రూపు రేఖలను మార్చి 100% అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిన బిఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేయడానికి, అభివృద్ధి పనుల పేరిట హుస్నాబాద్ కు వచ్చి, ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి, అవాకులు చవాకులు పేల్చి, ప్రజలకు ఒరగబెట్టింది ఏమీలేక, నలుగురు మంత్రులు నవ్వుల పాలయ్యారని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ధ్వజమెత్తారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సతీష్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నలుగురు మంత్రుల పర్యటన కొత్త సీసాలో పాత సారాయిని పోసినట్లు, పేలవంగా చెప్పగా సాగిందని విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపాదనలు పంపిన పనులకు మంజూరు వస్తే అట్టి మంజూరైన పనులకు శిలాఫలకం పెట్టుకొని అభివృద్ధి పేరిట శంకుస్థాపనలు చేయడం కాంగ్రెస్ కపటనాటకానికి కేరాఫ్ అడ్రస్ గా చరిత్రలో నిలిచిపోతుందని ఎద్దేవ చేశారు. 2023 ఎన్నికల సమయంలో హుస్నాబాద్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన హామీలు ఏ మాత్రం అమలు కాకపోగా అభివృద్ధి పేరిట మంత్రుల పర్యటనను పెట్టుకొని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని దుయ్యబట్టారు గౌరవెల్లి ప్రాజెక్టు నిర్వాసితులకు 30 లక్షల రూపాయలు ఇప్పిస్తానని దాంబికాలు పలికిన పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి అయ్యాక సైతం ఇచ్చిన హామీ అమలు చేయకుండా కేవలం 19 పరిహారం మాత్రమే అందించి నిర్వాసితుల జీవితాలతో పరిహాసమాడాలని మండిపడ్డారు గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి కాకుండా నాడు గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేయించింది ఇప్పుడున్న ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ అని కేసు వేసిన సర్పంచ్ రాజిరెడ్డి అనే వ్యక్తి ఇప్పుడు ఇదే పొన్నం ప్రభాకర్ ను విమర్శిస్తూ మంత్రికి దొరకకుండా చిక్కకుండా తిరుగుతున్నాడని ఇది పొన్నం ప్రభాకర్ పని తీరని ఎద్దేవా చేశారు. కొత్తపల్లి చిగురుమామిడి హుస్నాబాద్ నాలుగు వరసల రహదారికి ఎలాంటి మందులు రాకపోగా మంజూరు చేయించామని గొప్పలు చెప్పి శిలాఫలకం వేసి శంకుస్థాపన చేయడం తగదన్నారు ఇది హుస్నాబాద్ ప్రజలను మసిపూసి మారేడు కాయ చేయడమేనని విమర్శించారు ప్రస్తుతం ఉన్న రహదారి టిఆర్ఎస్ పార్టీ హయాంలోని నిర్మించినామన్నారు మెడికల్ కళాశాలనే రాలేదని పీజీ కాలేజీ పెట్టడం ఎలా సాధ్యమో మంత్రి పొన్నం ప్రభాకర్ కి తెలియాలని దుయ్యబట్టారు ప్రస్తుతం మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసం ఉంటున్న ఎమ్మెల్యే గెస్ట్ హౌస్ తోపాటు బాలికల జూనియర్ కళాశాల భవనం మాతా శిశు 100 పడకల ఆసుపత్రి గౌరవెల్లి ప్రాజెక్టు 90% వరకు పనులు పూర్తి చేశామని పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం ఎస్సీ ఎస్టీ గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించామని బీసీ మైనార్టీ గురుకులాలను హుస్నాబాద్ కు తీసుకొచ్చామని చెప్పారు ఇవన్నీ బి ఆర్ ఎస్ పార్టీ హయాంలో ముఖ్యమంత్రి ఆనాడు కెసిఆర్ మంజూరు చేసినవి కాదా తాను ఎమ్మెల్యేగా తీసుకొచ్చినవి కాదా అని ప్రశ్నించారు కేవలం కొత్తగా తాను మంజూరు చేయించిన మాత శిశు ఆసుపత్రిలో అదనంగా 100 పడకల మంజూరు మాత్రమే పొన్నం ప్రభాకర్ తీసుకొచ్చాడని, నేడు ఇంజనీరింగ్ తరగతుల నిర్వహణకు తాము కట్టించిన పాలిటెక్నిక్ కళాశాల భవనమే గతైందన్నారు. సమీకృత కార్యాలయాల మినీ కలెక్టరేట్ తోపాటు ఏసీపి కార్యాలయ భవనం ఎన్‌పీడీసీఎల్ డిఈ కార్యాలయ భవనం మినీ స్టేడియం నిర్మాణం, ఆర్టీఏ కార్యాలయం మహాసముద్రం గండి ప్రాజెక్టు పూర్తివేత పనులు జాతీయ రహదారి మంజూరు చేయించడం రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయించడం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం మార్కెట్ కమిటీలో అదనంగా గోదాముల నిర్మాణం ఇవన్నీ తన హయాంలో జరిగిన పనులు కావా అని ప్రశ్నించారు. అభివృద్ధిలో 100 సంవత్సరాలు ముందుకు తీసుకెళ్తే మాయ మాటలతో ప్రజలను మోసం చేసి ఎన్నికల్లో గెలిచి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నేడు హుస్నాబాద్ ను కబ్జాలకు దోపిడీకి కేరాఫ్ అడ్రస్ గా మార్చారని ఆరోపించారు ఇలాంటి ఇలాంటి మోసకారి కాంగ్రెస్ ను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు గడచిన పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ హయాంలో అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు ఎన్ని మంజూరు తీసుకొస్తే భవనాలు పూర్తి చేస్తే ముఖ్యమంత్రి నా ఇంటికి వచ్చిన హుస్నాబాద్ కు సతీష్ కుమార్ ఏం చేయలేదు అని పొన్నం ప్రభాకర్ చెప్పడం విడ్డూరమన్నారు. అవినీతి రహితంగా గత పది సంవత్సరాలు తనహయాంలో పరిపాలన కొనసాగిందన్నారు. ఇప్పుడు పోలీసు పోస్టింగ్లకు ఇతరత్రా రెవెన్యూ పోస్టింగులకు డబ్బులు పెద్ద ఎత్తున చేతులు మారుతున్నాయని ఇలాంటి దోపిడీ హుస్నాబాద్ నియోజకవర్గంలో గడచిన పది సంవత్సరాలలో జరిగిందని ఏ ఒక్క అధికారితో నిరూపించలేరని చెప్పారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారి నోటికాడ బుక్కను గొంజుకొని, దొడ్డిదారిలో బీఫామ్ పొంది, అడ్డదారిలో గెలిచిన పొన్నం ప్రభాకర్, హుస్నాబాద్ ను అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన నాపై విమర్శలు చేయడం సూర్యుడిపై ఉమ్మి వేసినట్లు ఉటుందని, మంత్రి పొన్నంతో పాటు కాంగ్రెస్ నాయకులు గుర్తెరుగలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉదారత చాటుకున్న హెచ్ఎం స్నేహితులు




**పాపన్నపేట,జూన్,28,మెదక్ టుడే న్యూస్:**

పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్నేహితులు పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు, బ్యాగులు బూట్లు అందించి తమ ఉదారత చాటుకున్నారు. పాపన్నపేట మండల పరిధిలోని ఎంకేపల్లి కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 30వేల విలువగల సామాగ్రి అందించారు. పాఠశాల హెచ్ఎం సుమలత 1992- 96 సంవత్సరాలలో వర్గల్ నవోదయ పాఠశాలలో చదువుకున్నారు. తాను పనిచేస్తున్న పాఠశాలలో సౌకర్యాల కొరతపై తమ సహచర పూర్వ విద్యార్థులకు తెలపడంతో వారు స్పందించి విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు, షూలు తదితర వస్తువులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి , పంతులు రాజు , మాజీ సర్పంచ్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# మహా న్యూస్ టీవీ ఛానల్ పై దాడులు చేయడం సిగ్గుచేటు.



**- చేగుంట మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు దొంతి రెడ్డి ఎల్లారెడ్డి,**



**చేగుంట జూన్ 28 మెదక్ టుడే న్యూస్ :**

పరిపాలనలో పాలకుల కు ప్రజలకు మధ్యల వారిది గా ఉండి ప్రసార మాధ్యమాలతో చైతన్య పరిచే జర్నలిజం పై ఈరోజు మహా న్యూస్ టీవీ చానల్ ప్రధాన కార్యాలయం హైదరాబాద్ లో బి ఆర్ ఎస్ పార్టీ దుండగులు దాడిచేయడం హేయ మైన చర్య పోన్ ట్యాపింగ్ విషయం పై వార్తలు ప్రసారం చేసింది, అనే కారణం తో దాడి చేయడానికి బి ఆర్ ఎస్ నాయకులకు సిగ్గుండాలి వార్తా పత్రికలు కానీ టీవీ చానల్స్ కాని మీరు చేయని తప్పును ప్రచారం చేయడం లేదు కాద,నిజాలను నిర్భయంగా ప్రచారాలు చేస్తున్నారు, బి ఆర్ ఎస్ పార్టీ 10 సంవత్సరాలలో చేసిన అవినీతి తో అ పార్టీ ప్రజలలో నమ్మకం కోల్పోయి పార్టీ మనుగడ కష్టం అవుతుంది అనే అసూయతో వార్తా ప్రసారలపై దాడి చేయడాన్ని భారతీయ జనతా పార్టీ చేగుంట మండల అధ్యక్షుడు దొంత్తిరెడ్డి ఎల్లారెడ్డి తీవ్రంగా ఖండిస్తూన్నారు.

మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...


# సంయమనం పాటిస్తున్నా.. సహనాన్ని పరీక్షించొద్దు

**- అక్రమార్కుల బండారం బయట పెడతా**
**- ఎవరినీ వదిలే ప్రసక్తే లేదు**
**-రసమయికిఎమ్మెల్యే కవ్వంపల్లి హెచ్చరిక**



**కరీంనగర్,జూన్,28,మెదక్ టుడే న్యూస్:** గత బీఆర్ఎస్ హయాంలో అక్రమాలకు,ఆక్రమణలకు పాల్పడిన వారి భరతం పడతానని, ఎవరినీ వదిలే ప్రసక్తే లేదని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. శనివారం ఎల్ఎండీ కాలనీలో క్యాంపు కార్యాలయంలో తిమ్మాపూర్ మండలానికి చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ఆయన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతుంటే పనీ పాట లేని రసమయి బాలకిషన్ , అతని అనుచరులు అడ్డగోలుగా ఆరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత కాలంగా పథకం ప్రకారం అసత్యపు ఆరోపణలతో దుష్ప్రచారం కొనసాగిస్తున్నారని, అప్పుడప్పుడు ఖండించినా తీరుమార్చుకోవడం లేదన్నారు. ఇంతకాలం సంయమనం పాటిస్తూ వస్తున్నానని, ఇంకా సహనాన్ని పరీక్షించొద్దని కవ్వంపల్లి పేర్కొన్నారు. ఇక నుంచి ఎవరినీ వదిలి పెట్టే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. ఇప్పటికే బీఆర్ఎస్ నేతల అక్రమ కట్టడాలను, ఆక్రమణలు తొలగించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇక ముందు కూడా అలాంటి అక్రమార్కుల భరతం పడతానని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన దళిత బందులో అనేక అవకతవకలు జరిగాయని, బీఆర్ఎస్ కార్యకర్తలనే లబ్ధిదారులుగా ఎంపిక చేశారని, లంచాలు తీసుకొని యూనిట్లు ఇప్పించిన విషయం మానకొండూర్ నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసని ఆయన పేర్కొన్నారు. దళిత బంధులో మూడు లక్షలు తీసుకొంటున్నారని సాక్షాత్తు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన విషయాన్ని ఆయన ఉటంకించారు. పదేళ్ల అధికారం కట్టబెడితే ఆటపాటలతోనే కాలంగడిపిన రసమయి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించిన పాపాన పోలేదని, పేదల సంక్షేమాన్ని గాలికొదిలారని ఎద్దేవా చేశారు. పదేళ్ల కాలంలో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఎన్ని కట్టించావో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్లు ఇవ్వలేని రసమయి కూడా పేదోళ్లకు ఇళ్లు ఇస్తుంటే జీర్ణించుకోలేక ఆ పథకం అమలుపై విషం చిమ్ముతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నదని చెప్పారు. బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షునికి కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామంటే ఇంతకు మించిన పారదర్శత ఇంకేముందని ఆయన ప్రశ్నించారు. వాస్తవాలు తెలుసుకోకుండా వాగడం సరికాదన్నారు. పేదల సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం కావాలని, ఆ లక్ష్య సాధన కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన చెప్పారు. అమలులో ఉన్న ఉచిత బస్సు ప్రయాణాలపై బీఆర్ఎస్ వాళ్లు చెత్తవాగుడు వాగుతూ మహిళలను అవమానపరుస్తున్నారని ఆయన విమర్శించారు. ఉచిత విద్యుత్ ప్రయోజనాలను పేదలు పొందుతున్నారన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని దొడ్డు బియ్యానికి బదులుగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రైతులకు 2 లక్షల వరకు రుణాలను మాఫీ చేశామని, తాజా రైతు భరోసా కింద 9000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు.గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎప్ చెక్కుల మంజూరు కావడం గగనమయ్యేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక చెక్కుల మంజూరు వేగవంతమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు 16 విడతల్లో చెక్కులు మంజూరయ్యాయని ఆయన చెప్పారు. ఇప్పటి వరకు మానకొండూర్ నియోజకవర్గంలో 5557 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 14.98 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ఎల్ గౌడ్, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, సిరిగిరి రంగారావు,కుంట రాజేందర్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, రాములు యాదవ్, మాచర్ల అంజయ్య, గొట్టె ముక్కుల సంపత్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, కొత్త రాజిరెడ్డి తోపాటు వివిధ గ్రామాల పార్టీఅధ్యక్షులు,కార్యకర్తలు,సీఎంఆర్ఎఫ్లబ్ధిదారులుపాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు ఆర్థిక చేయూత

**- మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**





**మానకొండూరు,జూన్,28,మెదక్ టుడే న్యూస్:** పేదలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయాలు అందించే ప్రక్రియను మరింత వేగవంతం చేశామని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. శనివారం ఆయన మానకొండూర్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇప్పటి వరకు 16 విడుతల్లో సీఎంఆర్ఎప్ చెక్కులు పంపిణీ చేశామని, మానకొండూర్ మండలానికి ఇప్పటి వరకు 1324 మందికి 3.45 కోట్ల రూపాయల మేరకు ఆర్థిక సహాయం అందించామని చెప్పారు. కాగా, 16వ విడతలో ఇప్పుడు మండలానికి చెందిన 151 మందికి 43లక్షల 49 వేల రూపాయలు మంజూరు కాగా, చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందించినట్టు ఆయన వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వకాలంలో సీఎంఆర్ఎప్ కింద ఆర్థిక సహాయాలు మంజూరు కావడానికి చాలా కాలం పట్టేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆర్థిక సహాయాలు అందించే ప్రక్రియ వేగవంతం చేశామని ఆయన వివరించారు. ప్రజలు సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి, మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, రామిడి తిరుమల్ రెడ్డి, కోండ్ర సురేశ్, బుర్ర శ్రీకాంత్, రామిడి శ్రీనివాస్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, కనకం కుమార్, ఎండీ ఇర్ఫాన్, సాయిరి దేవయ్య, గుడాల మహేందర్, మడుపు ప్రేమ్ కుమార్, బాబురావు, చిరంజీవి, బొంగోని సునిల్ గౌడ్,తాళ్లపల్లి నరేశ్, బాకారపు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన ఫోన్లను కేవలం 10 రోజులలోనే 127 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగినది మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.




**మెదక్ జూన్ 28 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
మొబైల్ ఫోన్ పోయిన, చోరికి .ఫోన్లను రికవరీ చేయడంలో కృషి చేసిన సిబ్బందిని అభినంధీచిన జిల్లా ఎస్పీ శ్రీ. డి.వి. శ్రీనివాస రావు ఐపిఎస్ గారు శనివారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో గత 10 రోజుల నుండి వివిధ రూపాల్లో పోగొట్టుకున్న 127 ఫోన్ల ను గుర్తించి రికవరీ చేసి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు చేతుల మీదుగా సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు భాదితులకు అందజేయడం జరిగింది. అధనపు ఎస్పీ.ఎస్ మహేందర్ మరియు డిసిఆర్బి ఇన్స్పెక్టర్ . మధు సుధాన్ గౌడ్ గారితో కలిసి బాధితులకు మొబైల్స్ అందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ
ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యవసరమైనది, దీనిని కమ్యూనికేషన్ కోసం, ఆన్లైన్ విద్య కోసం వినియోగిస్తున్నాం, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్, సోషల్ మీడియా అకౌంట్స్, వ్యక్తిగత ఫోటోలు మొదలైన వంటివి ఫోన్ లో నిక్షిప్తం చేసుకుంటున్నాము అన్నారు, మొబైల్ చోరికి గురైనా, పోగొట్టుకున్నా అందులో ఉన్న సమాచారం పోతుంది. నేరగాళ్లు మొబైల్ దొంగిలించి, వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మద్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై (డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్) పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈపోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ వివరించారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్ట్ నందు నమోదు చేసుకోవాలి, మొబైల్ ను బ్లాక్ చేసి, మీ సేవా ద్వారా ధరఖాస్తు సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు, వినియోగదారులు ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ దొంగలు దొంగిలించిన ఫోన్ లను మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని దొంగిలించబడిన ఫోన్ అని తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారని అన్నారు. ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ మొబైల్స్ రికవరీ చేయడం కోసం పోలీసు శాఖ కృత నిచ్చయంతో పని చేసినారు, ఒక్కో ఫోన్ రికవరీ కోసం చాలా కృషి చేశారు, ప్రజల కోసం పోలీసు ఎప్పుడు అందుబాటులో అంటారు, సమస్యలు వస్తె పోలీసు సేవలు వినియోగించుకోవాలి, పోలీసులు మనకోసం అన్నారు అని భావన ప్రతి ఒక్కరిలో ఉండాలి అన్నారు. జిల్లాలో వివిధ రూపాల్లో వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ ను సి ఈ ఐ ఆర్ అప్లికేషన్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ సిబ్బందిని, పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. పోయిన మొబైల్ ఫోన్లు మళ్లీ దొరకదనుకున్న బాధితులు జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్లను రికవరీ చేసి అందించినందుకు సంభందిత బాధితులు జిల్లా ఎస్పీ కి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఫోన్ పోగానే బ్యాంకింగ్ కు సంభందించి అన్ని బ్లాక్ చేసుకోవాలని సూచించారు.

## పాపన్నపేట మండలంలో పలు గ్రామాల్లో పర్యటించిన మెదక్ మెదక్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఏం పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి



**మెదక్.. పాపన్నపేట మండలం జూన్ 28 మెదక్ టుడే న్యూస్**
మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం మెదక్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి మండల నాయకులతో కలసి పలు గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు .ముందుగా ముద్దాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ దానయ్య ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకున్నారు. దానయ్య కు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు, అలాగే చీకోడ్ తాజా మాజీ సర్పంచ్ విజయ తిరుపతిరెడ్డి కూతురు వివాహం ఇటీవల జరిగింది. వారి గృహానికి చేరుకొని విజయ తిరుపతిరెడ్డి కూతురుని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొత్త లింగాయిపల్లిలో పెద్దమ్మ గుడి నిర్మాణం కోసం ఈరోజు స్లాబ్ వేయడం సందర్భంగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. నర్సింగ్ రావు పల్లి తండాలో ఇటీవల రోడ్ ప్రమాదంలో ఇద్దరు యువకులు మరణించారు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. యూసఫ్ పేట మాజీ సర్పంచ్ ఎరుపుల దాసు కిడ్నీ సమస్యలతో దయాలసిస్ చేయించుకుంటున్నారు. దాసును పరామర్శించి, మనోధైర్యాన్ని తెలిపారు. గాంధారిపల్లి గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు విశ్వం గారి తండ్రి ఇటీవల మరణించడం జరిగింది, అదేవిధంగా తుమ్మల పల్లి గ్రామానికి చెందిన లచ్చమ్మ శుక్రవారం మరణించారు,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్ , మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కొత్తపల్లి జగన్,తాజా మాజీ సర్పంచ్ లు గురుమూర్తి గౌడ్ లింగారెడ్డి, శ్రీనాథ్ రావు,నవీన్ గౌడ్, బద్రి మల్లేశం, నాయకులు దుర్గయ్య,కిష్టయ్య, తిరుపతి రెడ్డి,అనిల్ రెడ్డి, గోపాల్ సాయి రెడ్డి,ఆంటోనీ, తదితరులు ఉన్నారు.

## చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి కృషితో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ




**చేగుంట జూన్ 28 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలం వడియారం గ్రామనికి చెందిన కొంతలపల్లి జనార్దన్ గౌడ్ కి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో 60000/- వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని వడియరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు వెంకట్ గౌడ్ ,మాజీ ఎంపీటీసీ మామిండ్ల బాలయ్య ,దత్తుగారి శ్రీను,మొగిలి నర్సింలు,సకలి అంజయ్య,జెట్టి బాలయ్య దుబ్బాక యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అంకన్నగారి సాయి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఆందోళన వద్దు, అండగా ఉంటా : ఎమ్మెల్యే తలసాని



**బన్సీలాల్ పేట్, జూన్ 28 :** మీ ఇండ్లు మీకేనని.. ఎవరూ ఆందోళన చెందవద్దని.. అన్నింటికీ తాను అండగా ఉంటానని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ భరోసా ఇచ్చారు. తమ ఇండ్లను రెవెన్యూ అధికారులు సర్వే చేయడంతో ఆందోళన చెందిన రామస్వామి కాంపౌండ్, బర్కల్ బస్తీ వాసులు ఎమ్మెల్యేను కలిసి తమ ఆవేదన వెలిబుచ్చారు. దీంతో ఆయన బస్తీలలో పర్యటించి స్థానిక ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడే ఉంటున్న మిమ్మల్ని ఎవరూ ఖాళీ చేయించలేరని ధైర్యంగా ఉండాలని చెప్పారు. తాను మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పొజిషన్ సర్టిఫికెట్లను ఇప్పించే బాధ్యత తనదని ప్రకటించారు.బస్తీలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని చెప్పారు. తాను కలెక్టర్తో మాట్లాడానని, ఇక్కడి వాస్తవ పరిస్థితులను వివరించేందుకే కోర్టు ఆదేశాల మేరకు అధికారులు సర్వే నిర్వహించినట్లు వివరించారు. బాధితుల కోసం ఎంతటి పోరాటానికైనా వెనుకాడబోనని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, ముషీరాబాద్ తహసీల్దార్ రాణా ప్రతాప్ సింగ్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు లక్ష్మీపతి, ప్రేమ్ కుమార్, నాగభూషణం, సురేష్, బస్తీ వాసులు పాల్గొన్నారు.

## ఏనుగును తెచ్చేందుకు వెళ్లడంతోనే.. ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఎన్నిక వాయిదా



**బంజారాహిల్స్, జూన్ 28:** శ్రీనగర్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో పాలకమండలి చైర్మన్ ఎన్నికను ఆఖరి నిమిషంలో వాయిదా వేయడానికి కారణం తాను బోనాల పండుగ కోసం కర్ణాటక నుంచి ఏనుగును తెచ్చేందుకు వెళ్లడమేనని ఆలయ ఈవో శ్రీనివాసశర్మ తెలిపారు. ఆలయ పాలకమండలి సమావేశాన్ని ఆఖరి నిమిషంలో వాయిదా వేయడం, చైర్మన్ ఎన్నిక కోసం సిద్ధమైన ఓ గ్రూపు సభ్యుల ఆగ్రహంతో శుక్రవారం గందరగోళం నెలకొన్న సంగతి తెలిసిందే. పాలకమండలి సభ్యుల్లో శ్రీనగర్ కాలనీకి చెందిన ఓ వ్యక్తి చైర్మన్ పదవి కోసం నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రి ద్వారా పైరవీ చేస్తున్న వైనాన్ని కమిటీ సభ్యులు బయటపెట్టిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై లో కథనం రావడంతో అధికారులు దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు.పాలకమండలి సమావేశాన్ని వాయిదా వేస్తున్న విషయం గురించి ముందుగానే సభ్యులకు తెలియపర్చాల్సి ఉండేదని, అనుమానాలు కల్పించేలా ప్రవర్తించడం మంచిది కాదంటూ స్థానిక అధికారులపై సీరియస్ అయినట్లు తెలుస్తోంది. కాగా జిల్లాకు సంబంధం లేని ఓ మంత్రి పాలకమండలి ట్రస్ట్ చైర్మన్ అంశంలో జోక్యం చేసుకుంటున్నారన్న ఆరోపణలు అధికారపార్టీ నేతల్లో సైతం చర్చనీయాంశం అయ్యాయి. ఈ మొత్తం వ్యవహారం మరింత బయటకు వస్తే ఇబ్బందులు తప్పవని భావించిన దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశాలతో శనివారం ఆలయ ఈవో శ్రీనివాసశర్మ ఓ పత్రికా ప్రకటన జారీ చేశారు. త్వరలో నగరంలో జరగనున్న బోనాల వేడుకల్లో పాల్గొనేందుకు కర్ణాటక నుంచి శిక్షణ పొందిన ఏనుగును తీసుకురావాల్సి ఉండగా ఆ పనిమీద తాను వెళ్లానని, అనుకోకుండా పడిన పని కారణంగానే పాలకమండలి చైర్మన్ ఎన్నికను వాయిదా వేయాల్సి వచ్చిందని వివరణ ఇచ్చారు. త్వరలోనే సమావేశాన్నినిర్వహించి పాలకమండలి ట్రస్ట్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ పూర్తిచేస్తామని పేర్కొన్నారు.

## ఢిల్లీ బాసుల మెప్పు కోసమే అన్నపూర్ణ క్యాంటీన్ పేరు మార్పు: మెట్టుగూడ కార్పొరేటర్




**అడ్డగుట్ట, జూన్ 28:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనపై దృష్టి పెట్టకుండా పేర్ల మార్పుపైనే నిరంతరం దృష్టి పెడుతుందని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత ఎద్దేవా చేశారు. అన్నపూర్ణ క్యాంటీన్కు ఇందిరమ్మ క్యాంటీన్ పేరు పెట్టడాన్ని నిరసిస్తూ మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద నిర్వహించిన మహాధర్నాలో కార్పొరేటర్ సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ%ౌ% రాజకీయ లబ్ధి కోసమే పేరును మారుస్తున్నారని విమర్శించారు. ఢిల్లీ పెద్దల మెప్పు పొందడం కోసమే సీఎం రేవంత్ రెడ్డి అన్నపూర్ణ పేరును ఇందిరమ్మ క్యాంటీన్గా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి దాన్ని కాపీ పేస్ట్ చేసే కాంగ్రెస్ ప్రభుత్వానికి పేర్లు మార్చడం తప్ప ప్రజలకు సుపరిపాలనను అందించడం చేతకాదని ధ్వజమెత్తారు.

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY
తెలుగు దిన పత్రిక...
ఆదివారం, జూన్ 29 2025

# రా చీఫ్‌గా పరాగ్ జైన్ నియామకం


## జులై 1న బాధ్యతలు



**పంజాబ్** రిసెర్చ్ అండ్ ఎనాలసిస్ వింగ్'చీఫ్‌గా పంజాబ్ క్యాడర్ ఐపీఎస్ అధికారి పరాగ్ జైన్ నియమితులయ్యారు. ప్రస్తుత చీఫ్ రవి సిన్హా పదవీకాలం ఈనెల 30తో ముగియనుండటంతో.. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. తదుపరి రా చీఫ్‌గా పరాగ్ జైన్‌ను నియమిస్తూ నియామకాల క్యాబినెట్ కమిటీ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. జులై 1న పరాగ్ జైన్ రా చీఫ్‌గా పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. రెండేళ్లపాటు ఆయన ఆ పదవిలో కొనసాగనున్నారు.పరాగ్ జైన్.. 1989 బ్యాచ్ పంజాబ్ క్యాడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. ప్రస్తుతం ఏవియేషన్ రీసెర్చ్ సెంటర్‌లో హెడ్‌గా పనిచేస్తున్న ఆయన్ని.. రవి సిన్హా స్థానంలో రా చీఫ్‌గా మోదీ ప్రభుత్వం నియమించింది. పాకిస్థాన్‌పై ఇటీవలే భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో పరాగ్ జైన్ కీలక పాత్ర పోషించారు. ఇంటెలిజెన్స్ విభాగానికి సంబంధించిన కీలక సమాచారాన్ని అందించడంలో కృషి చేశారు. అదేవిధంగా జమ్ము కశ్మీర్‌లోని ఉగ్రవాద కార్యకలాపాలకు వ్యతిరేకంగా చేపట్టిన ఆపరేషన్‌లో సైతం పరాగ్ తన వంతు పాత్రను సమర్థవంతంగా నిర్వర్తించారు.

# షేక్‌పేట్ గురుకుల హాస్టల్‌లో ఇంటర్

## ఫస్టియర్ విద్యార్థి ఆత్మహత్య




**మెహిదిపట్నం జూన్ 28:** నాన్న హాస్టల్‌లో ఉండటం నాకు ఇష్టం లేదు.. వచ్చి ఇంటికి తీసుకొని పో.. అని ఓ కొడుకు కోరగా.. రేపు వస్తా బిడ్డ అంటూ ఒకరోజు ఆలస్యం చేసిన తండ్రి.. ఉన్న ఒక్క కొడుకుని పోగొట్టుకున్నాడు . ఈ హృదయ విదారక సంఘటన గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. జహీరాబాద్‌కు చెందిన మహిపాల్‌కు ప్రభాస్ (17) ఒకే ఒక్క కుమారుడు. అతడు గోల్కొండ సమీపంలోని అల్కాపూర్ రోడ్డులో ఉన్న షేక్‌పేట్ గురుకుల హాస్టల్ పాఠశాలలో ఉంటూ ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ చదువుతున్నాడు. మూడు రోజులుగా తనకు ఇక్కడ ఉండడం ఇష్టం లేదని, వచ్చి తీసుకెళ్లాలని తండ్రికి ఫోన్ చేసి కోరుతున్నాడు.శుక్రవారం తండ్రి మహిపాల్ రావాల్సి ఉండగా అనివార్య కారణాల వల్ల రాలేకపోయాడు. దీంతో మనస్థాపానికి గురైన ప్రభాస్ శనివారం ఉదయం తన హాస్టల్ గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న గోల్కొండ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునే మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మూడు నెలల నుంచి జీతాల్లేవ్..

## మున్సిపల్ సిబ్బంది అవస్థలు



**కీసర, జూన్ 28 :** మూడు నెలల నుంచి మున్సిపాలిటీ సిబ్బందికి జీతాలు ఇవ్వకపోవడంతో కార్మికులు పడుతున్న బాధలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి. గత మూడు నెలల నుంచి దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని కీసర వార్డు కార్యాలయంలో పనిచేసే మున్సిపాలిటీ సిబ్బందికి ప్రభుత్వం జీతాలు ఇవ్వకపోవడంతో తాము ఏ విధంగా జీవించాలని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.నడుం వంచి ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రతి రోజు పనులు చేస్తున్నామని, ప్రభుత్వానికి తమ జీతాల గురించి పలుమార్లు విన్నవించుకున్నా పట్టించుకునే నాథుడే దిక్కులేకుండా పోయాడన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.తాము ఏండ్ల నుంచి పనిచేస్తున్నా పర్మినెంట్ చేయడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తమకు పెండింగ్ ఉన్న 3 నెలల జీతాలను వెంటనే ఇవ్వాలని మున్సిపాలిటీ సిబ్బంది కోరుతున్నారు.

# రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలను

## కట్టడి చేయాలి: యాద క్రాంతి



**ఉస్మానియా యూనివర్సిటీ:** రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలను కట్టడి చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు, సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి యాద క్రాంతి (డిమాండ్ చేశారు. నిరుపేద విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని ఫీజుల పేరుతో జలగల్లా పట్టిపీడిస్తున్నారని ఆరోపించారు. దీనిని నియంత్రించాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా తాము సందర్శించిన వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కూడా లేవని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికి వదిలేసిందని దుయ్యబట్టారు.ప్రభుత్వం ఏర్పడి దాదాపు 18 నెలలు గడుస్తున్నా నేటికీ విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడమే దీనికి నిదర్శనం అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అసమర్థత వల్ల ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఫీజులతో పాటు పుస్తకాలు, యూనిఫాంల పేరుతో అందిన కాడికి దండుకుంటున్నాయని వాపోయారు. రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పేరుకుపోవడంతో యాజమాన్యాలు కళాశాలలను నడపలేని స్థితికి దిగజారాయని గుర్తు చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థలు నడుపుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యాశాఖకు మంత్రిని నియమించడంతోపాటు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల ఫీజుల దోపిడీని నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మిగిలిన విద్యార్థి సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# హిందీకి మేం వ్యతిరేకం కాదు.. కానీ ప్రైమరీ స్కూల్ స్థాయిలో వద్దు : శరద్‌పవార్



**మహారాష్ట్ర** ప్రజలు హిందీ భాషకు వ్యతిరేకం కాదని, అయితే 1 నుంచి 4 తరగతుల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తప్పనిసరిగా హిందీ నేర్చుకోవాలని నిబంధన విధించడం మాత్రం తగదని ఎన్సీపీఅధ్యక్షుడు శరద్ పవార్ అన్నారు. 5వ తరగతి నుంచి హిందీ నేర్చుకోవడం విద్యార్థులకే మంచిదన్నారు.భాషా వివాదాలపై శుక్రవారం పవార్ స్పందిస్తూ.. దేశంలో 55 శాతం మంది మాట్లాడే హిందీని అలక్ష్యం చేయలేమన్నారు. మరాఠా, ఇంగ్లిష్ మీడియం స్కూళ్లలో 1 నుంచి 5వ తరగతి వరకు హిందీని మూడోభాషగా బోధించాలని గత వారం మహారాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులతో వివాదం మొదలైంది.మహారాష్ట్ర విద్యార్థులపై హిందీని రుద్దే ప్రయత్నాన్ని తాము తీవ్రంగా ప్రతిఘటిస్తామని, జూలై 5, 7 తేదీల్లో విడివిడిగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని శివసేన (ఉద్ధవ్), మహారాష్ట్ర నవ నిర్మాణసేన పార్టీలు గురువారం ప్రకటించాయి. మరాఠీ మూలాలు రూపుమాపడానికి రాష్ట్ర ప్రభుత్వం భాషాపరమైన ఎమర్జెన్సీని విధిస్తోందని విమర్శలు చేశాయి.

# నా కుమార్తెలా ఇంకెంతమంది ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలికావాలి

**– కోల్‌కతా ఘటనపై ఆర్జీకార్ బాధితురాలి తండ్రి**




**కోల్‌కతా** ఆర్జీకర్ హత్యాచార ఘటనను మరవక ముందే పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో మరో దారుణ ఘటన చోటుచేసుకుంది. పెండ్లికి నిరాకరించిందన్న అక్కసుతో కోల్‌కతా న్యాయ కళాశాలకు చెందిన 24 ఏండ్ల విద్యార్థిని)పై అదే కళాశాల పూర్వ విద్యార్థి, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) విద్యార్థి విభాగం నాయకుడు మరో ఇద్దరు విద్యార్థులతో కలసి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటన ప్రస్తుతం దేశ వ్యాప్తంగా సంచలనం రేపుతోంది.మరోవైపు అత్యాచారం ఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ దారుణాన్ని ఆర్జీ కార్ హత్యాచార బాధితురాలి తండ్రితీవ్రంగా ఖండించారు. 'పశ్చి మ బెంగాల్‌లో మహిళలపై అఘాయిత్యాలు ఆగడం లేదు. నా కుమార్తెలా ఇంకెంతమంది ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలికావాలి..?' అంటూ ప్రశ్నించారు. తన కుమార్తె విషయంలో వేలాది మంది రోడ్లపైకి వచ్చి పోరాడినా, పరిస్థితుల్లో మార్పు రాకపోవడంపై ఆయన కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వం ఉదాసీనత వల్లే రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# నా కుమారుడి వీర్యాన్ని నాశనం చేయొద్దు.. బాంబే హైకోర్టులో మహిళ పిటిషన్




**మహారాష్ట్ర** చనిపోయిన తన కుమారుడి వీర్యాన్ని నాశనం చేయవద్దని, తమకు అప్పగించాలని మహారాష్ట్ర రాజధాని ముంబై కి చెందిన ఓ తల్లి బాంబే హైకోర్టు ను ఆశ్రయించింది. పెళ్లి కాకుండానే తన కుమారుడు క్యాన్సర్‌తో మృతిచెందాడని, కుటుంబ వారసత్వాన్ని నిలుపుకునేందుకు అతడి వీర్యాన్ని తమకు అప్పగించేలా ఆదేశాలు జారీచేయాలని కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలుచేశారు.తమను సంప్రదించకుండానే తన కుమారుడు మరణానంతరం తన వీర్యాన్ని నాశనం చేయమని సంతాన సాఫల్య కేంద్రం (ఐవీఎఫ్) లోని సమ్మతి పత్రాలపై సంతకం చేశారని ఆమె కోర్టుకు చెప్పారు. దీనిపై తాజాగా విచారణ జరిపిన జస్టిస్ మనీష్ పటేల్ ఏకసభ్య ధర్మాసనం తుది తీర్పు వెలువరించే వరకు వీర్యాన్ని కాపాడాలని సంతాన సాఫల్య కేంద్రానికి ఆదేశాలు జారీచేసింది. తదుపరి విచారణను జూలై 30వ తేదీకి వాయిదా వేసింది.తమ ఏకైక కుమారుడు ప్రాణాంతక క్యాన్సర్ బారిన పడటంతో వంశాభివృద్ధి కోసం అతడి వీర్యాన్ని ఐవీఎఫ్ సెంటర్‌లో భద్రపర్చారు. అయితే తన మరణానంతరం తన వీర్యాన్ని నాశనం చేయవచ్చునని ఐవీఎఫ్ కేంద్రానికి ఇచ్చిన సమ్మతి పత్రంలో అతడు సంతకం చేశాడు. ఈ క్రమంలో కుమారుడి అతడి వీర్యాన్ని గుజరాత్‌లోని ఐవీఎఫ్ సెంటర్‌కు తరలించాలని తల్లి ముంబైలోని సంతాన సాఫల్య కేంద్రాన్ని కోరింది.దాంతో ఆమె కుమారుడు తన వీర్యాన్ని మరణాననంతరం నాశనం చేయవచ్చని సమ్మతి పత్రంపై సంతకం చేసిన విషయాన్ని వారు తెలిపారు. దాంతో ఆమె బాంబే హైకోర్టును ఆశ్రయించారు.

# యాంకర్ సూసైడ్ కేసులో ట్విస్ట్.. కళ్ళని దానం చేసిన స్వేచ్ఛ



ప్రముఖ టీవీ యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య అందరు ఉలిక్కిపడేలా చేసింది. ఎంతో చలాకీగా ఉండే స్వేచ్ఛ ఇలా ఆకస్మిక మరణం చెందుతుందని ఎవరు ఊహించలేదు. స్వేచ్ఛ ఆత్మహత్య అనంతరం పూర్ణ చంద్ర నాయక్ అనే వ్యక్తి అజ్ఞాతంలోకి వెళ్లినట్లు వార్తలు వస్తున్నాయి. స్వేచ్ఛకి గతంలోనే వివాహం కాగా, ఆమె తన భర్త నుండి విడిపోయి పూర్ణ చంద్రతో ఉంటున్నట్లు సమాచారం. అయితే స్వేచ్ఛ, పూర్ణ చంద్రనాయక్ మధ్య కొన్నాళ్లుగా విభేదాలు చోటు చేసుకున్న నేపథ్యంలో ఆయనతో కలిసి ఉండలేనని స్వేచ్ఛ ఇటీవలే తన తల్లిదండ్రులకు తెలిపినట్లు వార్తలు వస్తున్నాయి.పెళ్లి చేసుకుంటానని స్వేచ్ఛకు మాట ఇచ్చిన పూర్ణ చంద్ర కాలయాపన చేస్తున్న నేపథ్యంలో ఇద్దరి మధ్య గొడవ జరిగి , ఈ విషయంలోనే స్వేచ్ఛ ఆత్మహత్య చేసుకుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్వేచ్ఛ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.స్వేచ్ఛ మృతిపై తండ్రి శంకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన కూతురు చావుకు పూర్ణచందర్ అనే వ్యక్తి కారణమంటూ కామెంట్ చేశారు. మూడు సంవత్సరాల నుంచి తన కూతురు వెంట పూర్ణచందర్ పడ్డాడని.. అతడి వేధింపుల వల్లనే తన కూతురు ఆత్మహత్య చేసుకుందని చెప్పుకొచ్చాడు.నా కూతురు పెళ్లికి అంగీకరించిన కూడా ఇద్దరి మధ్య చాలా సార్లు గొడవ జరిగింది. ఇటీవల గొడవలు పీక్స్‌కి చేరడంతో పూర్ణచందర్‌తో కలిసి ఉండను అని పూర్ణ తేల్చి చెప్పింది. జూన్ 26న ఇద్దరికీ గొడవ జరిగితే నన్ను ఇంటికి రమ్మని పిలిచింది. అప్పుడు నేను వెళ్లగా .. పూర్ణచందర్‌తో నేను రిలేషన్ లో ఉండలేను అని చెప్పుకొచ్చింది . పూర్ణచందర్ వేధింపుల వల్ల నా కూతురు తీవ్ర మానసిక వేదనకు గురై ఆత్మహత్య చేసుకుంది అంటూ తండ్రి శంకర్ తీవ్ర ఆవేదన చెందారు. ఇక గాంధీ ఆసుపత్రిలో స్వేచ్ఛ పోస్ట్ మార్టం పూర్తి కాగా, స్వేచ్ఛ కుటుంబ సభ్యులు.. ఆమె కళ్లను దానం చేశారు.ప్రముఖ టీవీ యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య అందరు ఉలిక్కిపడేలా చేసింది. ఎంతో చలాకీగా ఉండే స్వేచ్ఛ ఇలా ఆకస్మిక మరణం చెందుతుందని ఎవరు ఊహించలేదు. స్వేచ్ఛ ఆత్మహత్య అనంతరం పూర్ణ చంద్ర నాయక్ అనే వ్యక్తి అజ్ఞాతంలోకి వెళ్లినట్లు వార్తలు వస్తున్నాయి. స్వేచ్ఛకి గతంలోనే వివాహం కాగా, ఆమె తన భర్త నుండి విడిపోయి పూర్ణ చంద్రతో ఉంటున్నట్లు సమాచారం. అయితే స్వేచ్ఛ, పూర్ణ చంద్రనాయక్ మధ్య కొన్నాళ్లుగా విభేదాలు చోటు చేసుకున్న నేపథ్యంలో ఆయనతో కలిసి ఉండలేనని స్వేచ్ఛ ఇటీవలే తన తల్లిదండ్రులకు తెలిపినట్లు వార్తలు వస్తున్నాయి.పెళ్లి చేసుకుంటానని స్వేచ్ఛకు మాట ఇచ్చిన పూర్ణ చంద్ర కాలయాపన చేస్తున్న నేపథ్యంలో ఇద్దరి మధ్య గొడవ జరిగి , ఈ విషయంలోనే స్వేచ్ఛ ఆత్మహత్య చేసుకుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్వేచ్ఛ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.స్వేచ్ఛ మృతిపై తండ్రి శంకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన కూతురు చావుకు పూర్ణచందర్ అనే వ్యక్తి కారణమంటూ కామెంట్ చేశారు. మూడు సంవత్సరాల నుంచి తన కూతురు వెంట పూర్ణచందర్ పడ్డాడని.. అతడి వేధింపుల వల్లనే తన కూతురు ఆత్మహత్య చేసుకుందని చెప్పుకొచ్చాడు. నా కూతురు పెళ్లికి అంగీకరించిన కూడా ఇద్దరి మధ్య చాలా సార్లు గొడవ జరిగింది. ఇటీవల గొడవలు పీక్స్‌కి చేరడంతో పూర్ణచందర్‌తో కలిసి ఉండను అని పూర్ణ తేల్చి చెప్పింది. జూన్ 26న ఇద్దరికీ గొడవ జరిగితే నన్ను ఇంటికి రమ్మని పిలిచింది. అప్పుడు నేను వెళ్లగా .. పూర్ణచందర్‌తో నేను రిలేషన్ లో ఉండలేను అని చెప్పుకొచ్చింది . పూర్ణచందర్ వేధింపుల వల్ల నా కూతురు తీవ్ర మానసిక వేదనకు గురై ఆత్మహత్య చేసుకుంది అంటూ తండ్రి శంకర్ తీవ్ర ఆవేదన చెందారు. ఇక గాంధీ ఆసుపత్రిలో స్వేచ్ఛ పోస్ట్ మార్టం పూర్తి కాగా, స్వేచ్ఛ కుటుంబ సభ్యులు.. ఆమె కళ్లను దానం చేశారు.

# భారత్ దాడిలో దెబ్బతిన్న టెర్రరిస్ట్ లాంచ్‌ప్యాడ్స్‌ను తిరిగి పునర్నిర్మిస్తోన్న పాక్.



**కశ్మీర్** సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ కు భారత్ 'ఆపరేషన్ సిందూర్' ద్వారా గట్టి గుణపాఠం చెప్పిన విషయం తెలిసిందే. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భీకర దాడులు చేసింది. భారత్ చేపట్టిన ఈ దాడుల్లో ఉగ్రస్థావరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అయితే, భారత్ చేతి లో చావుదెబ్బ తిన్నప్పటికీ పాక్ తీరులో మాత్రం మార్పు రావడం లేదు. ఆపరేషన్ సిందూర్ లో దెబ్బతిన్న టెర్రరిస్ట్ లాంచ్‌ప్యాడ్స్‌ను పాక్ మళ్లీ తిరిగి పునర్నిర్మిస్తోంది.భారత్ జరిపిన ఖచ్చితమైన సైనిక దాడుల సమయంలో ధ్వంసమైన ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లు, శిక్షణా శిబిరాలను పాకిస్థాన్ పునర్నిర్మించడం ప్రారంబి ,ంచిందని సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడి`ాలో వరుస కథనాలు వస్తున్నాయి. పాకిస్థాన్ సైన్యం, ఆ దేశ గూఢ చార సంస్థ ఐఎస్ఐ కలిసి ఉగ్రవాద ట్రైనింగ్ క్యాంపులను, పీఓకేలో ఉగ్రవాదుల కోసం మౌలిక సదుపాయాలను నిర్మిస్తు న్నట్లు సమాచారం. నియంత్రణ రేఖ వెంబడి ఉన్న దట్టమైన అడవుల్లో భారత రాడార్, ఉపగ్రహాలు గుర్తించలేని విధంగా హైటెక్ మినీఉగ్ర శిబిరాలను పాక్ నిర్మిస్తున్నట్లు నిఘా సంస్థలు సూచిస్తున్నాయి.లుని, పుట్వాల్, తైపు పోస్ట్, జమిలా పోస్ట్, ఉమ్రాన్వాలి, చాప్రార్, ఫార్వర్డ్ కహుటా, చోటా చక్, జంగ్లోరా వంటి ప్రాంతాల్లో శిబిరాలను పునర్నిర్మిస్తున్నట్లు తెలిసింది. కొత్తగా నిర్మిస్తున్న ఈ శిబిరాల్లో థర్మల్ ఇమేజర్లు, ఫోలేజ్–పెనెట్రేటింగ్ రాడార్, ఉపగ్రహ నిఘాను ఎదుర్కోవడానికి రూపొందించిన అధునాతన సాంకేతికతలు అమర్చినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. పాక్ సైన్యం, ఐఎస్ఎస్ కూడా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 13 లాంచ్ ప్యాడ్‌లను తిరిగి అభివృద్ధి చేస్తున్నట్లు నిఘా వర్గాల సమాచారం. కెల్, షార్ది, దుధ్నియల్, అత్ముకం, జురా, లీపా వ్యాలీ, పచిబన్ చమన్, తాండ్‌పాని, నయాలి, జన్కోట్, చకోటి, నిక్రెల్, ఫార్వర్డ్ కహుటా వంటి ప్రాంతాల్లో వీటిని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిసింది.వీటితోపాటు జమ్ము సెక్టార్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఉన్న నాలుగు లాంచ్‌ప్యాడ్‌లను ఐఎస్ఐ తిరిగి అభివృద్ధి చేస్తున్నట్లు సమాచారం. వీటిలో మస్రూర్ బడా భాయ్, చాప్రార్, లూని, షకర్‌గఢ్‌లోని డ్రోన్ సెంటర్లు ఉన్నాయి. భారత్ దెబ్బకు తీవ్రంగా నష్టపోయిన పాక్ ఒకే ప్రదేశంలో ఉగ్రవాదులు ఉండకుండా.. పెద్ద శిబిరాలను చిన్నవిగా విభజించినట్లు తెలుస్తోంది. ఇలా చేయడం వల్ల ఏదైనా దాడి జరిగినా నష్టాన్ని నివారించొచ్చని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతి మినీ క్యాంప్‌కు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రత్యేకంగా శిక్షణ పొందినపాక్ఆర్మీసిబ్బంది వీటిని పర్యవేక్షించనున్నట్లు సమాచారం.

# కారులో రూ.9 లక్షలకుపైగా డబ్బుతో పోలీస్ అధికారి.. పట్టుకున్న ఏసీబీ



**జైపూర్:** ఒక పోలీస్ అధికారి లంచంగా తీసుకున్న రూ.9 లక్షలకుపైగా డబ్బుతో కారులో వెళ్తున్నాడు. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కు ఈ సమాచారం తెలిసింది. దీంతో ఏసీబీ అధికారులు మార్గమధ్యలో ఆ పోలీస్ అధికారి కారు ఆపి తనిఖీ చేశారు. అందులో ఉన్న రూ.9.35 లక్షల డబ్బును స్వాధీనం చేసుకున్నారు. ఆ పోలీస్ అధికారి ఇంట్లో సోదాలు చేయగా రూ.30 లక్షల నగదు లభించింది. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో ఈ సంఘటన జరిగింది. అదనపు పోలీస్ సూపరింటెండెంట్ (ఏఎస్పీ) జగారామ్ మీనా శుక్రవారం సాయంత్రం ఝులావర్ నుంచి జైపూర్‌కు కారులో వస్తున్నారు.కాగా, పోలీస్ అధికారి ఆ పోలీస్ అధికారి ఇంట్లో సోదాలు చేయగా రూ.30 లక్షల నగదు లభించింది.మీనా కారులో భారీగా డబ్బు ఉన్నట్లు ఏసీబీ ఇంటెలిజెన్స్ వింగ్‌కు సమాచారం అందింది. దీంతో శివదాస్‌పురా టోల్ పోస్ట్ వద్ద ఆయన కారును ఏసీబీ అధికారులు ఆపి తనిఖీ చేశారు. అందులో ఉన్న రూ.9.35 లక్షల డబ్బును స్వాధీనం చేసుకున్నారు.మరోవైపు ఏఎస్పీ మీనా ఆ డబ్బు గురించి సరైన సమాధానం చెప్పలేదు. ఈ నేపథ్యంలో జగత్‌పురాలోని కేసర్ నగర్‌లో ఉన్న మీనా ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. ఆ ఇంట్లో రూ.30 లక్షల నగదుతో పాటు, బంగారం, ఆస్తుల పత్రాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఆ పోలీస్ అధికారి అక్రమ సంపాదనపై దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీబీ డైరెక్టర్ జనరల్ (డీజీ) డాక్టర్ రవి ప్రకాష్ మెహర్డా తెలిపారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..